# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీగా మల్లన్న పట్నాలు



**హుజురాబాద్:ఏప్రిల్ 19 (తెలంగాణ వాణి)** హుజురా బాద్ మండలం సిర్సపల్లి ఐలోని మల్లన్న దేవాలయం సమీపంలో ఏర్పాటు చేయా లని ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీగా మల్లన్న పట్నాలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ,మల్లన్న దేవాలయం పవిత్రతకు భంగం కలిగే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అంగీకరిం చబోమని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల దుర్వాస న,కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం



పడటంతో పాటు భూగర్భ జలాలు కలుషితం అవుతూ రైతులకు నష్టం జరుగుతుం దని అన్నారు.డంపింగ్ యార్డ్ అంశంపై ప్రశ్నిస్తున్నందుకే సిఐడి కేసులు పెట్టడం ప్రజాస్వా మ్యానికి విరుద్ధ మని,కేసులు పెట్టినా ప్రజల కోసం తన పోరాటం ఆపేది లేదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, రైతులు,యువకులు మరియు స్థానిక ప్రజలు భారీగా పాల్గొని డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ ఏర్పాట్లపై సమీక్ష



**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19 (తెలంగాణ వాణి ప్రతినిధి)** ముఖ్యమంత్రి భూపాలపల్లి జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్, ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సభ ఏర్పాట్ల ను సమీక్షించారు.ఈ సంద ర్భంగా సభా స్థలం,హెలి ప్యాడ్,పార్కింగ్ ప్రాంతాలు మరియు వేదిక ఏర్పాట్లను వారు సమగ్రంగా పరిశీలిం చారు.సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ పరిస్థితులపై అధికారుల ను అడిగి వివరాలు తెలుసు కున్నారు.హెలిప్యాడ్‌ను కూడా పరిశీలించారు. అదనంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ,ప్రజల సౌకర్యాలపై అవసరమైన సూచనలు చేశారు.కార్యక్ర మం సజావుగా నిర్వహించేం దుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి

## అగ్నిమాపక వాహనాలతో నగరంలో ర్యాలీ



**కరీంనగర్ టౌన్:ఏప్రిల్ 19 (తెలంగాణ వాణి)** ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తు న్న జాతీయ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లా అగ్నిమాపక శాఖ సిబ్బంది నగరంలో అగ్నిమాపక శకటాల ర్యాలీని నిర్వహించారు.జిల్లా అగ్ని మాపక అధికారి ఎం.శ్రీనివా సరెడ్డి ఆధ్వర్యంలో 40 మంది సిబ్బంది,11 వాహనాలు పది కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వ హించాయి..ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో అగ్ని ప్రమా దాల పట్ల ప్రజలను అప్రమ త్తం చేసేందుకు ర్యాలీ నిర్వ హించామని తెలిపారు.ప్రజల ను చైతన్య పరిచేందుకు మాక్ డ్రిల్స్,ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున తీసు కోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తున్నామని, ప్రాణ,ఆస్తి నష్టాలను నివారించేందుకు చర్యలపై వివరిస్తున్నామని అన్నారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు ప్రమాద నివారణ సూచన లను తెలియజేసే కరపత్రాల ను అందజేశారు.ఈ కార్య క్రమంలో అగ్ని మాపక అధికారులు రాజకు మార్,శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారురాలు సత్తెమ్మకు నివాళు ర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**వేములవాడ:ఏప్రిల్ 19 (తెలంగాణ వాణి)** వేముల వాడ నియోజకవర్గం అగ్ర హారానికి చెందిన ప్రముఖ ఉద్యమకారురాలు తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె పార్థివ దేహానికి నివాళు లర్పించడమే కాకుండా, స్వయంగా పాడె మోశారు







# డాక్టర్ మలయశ్రీ సంస్మరణ సభ

**కరీంనగర్ టౌన్:ఏప్రిల్ 19 (తెలంగాణ వాణి)** డాక్టర్ మలయశ్రీ సంస్మరణ సభ కరీంనగర్ టౌన్ లో ఓ ప్రయివేట్ హాల్ లో ఆదివారం భారత రాష్ట్రీయ సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారయ్య సభ అధ్యక్షులుగా జరిగింది.కవి రచయిత కాల్వ మల్లయ్య మరియు డాక్టర్ తిరుపతయ్య మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్ బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తిరుపతి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డీటీఫ్,రొంటాల బుచ్చయ్య మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి,రామచందర్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బహుజన్ సమాజ్ పార్టీ రాజయ్య లక్ష్మణ్ కరీంనగర్ జిల్లా భారత రాష్ట్ర సమాజ అధ్యక్షులు కవి రచయిత ముక్కెర సంపత్,బాలసాని రాజయ్య,సుదర్శన్ కరీంనగర్ సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేష న్(ఎస్ఎస్ ఎఫ్)రాష్ట్ర అధ్య క్షులు స్పార్టకస్ రాజ్ కుమార్ జన విజ్ఞాన వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ మాడుగుల రాములు జి ఎస్ ఆర్ ఆంజనేయులు ఖమ్మం ఉపాధ్యాయులు కవి రచ యిత వాగ్గేయకారుడు భరత్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ సత్తెమ్మ మృతి బాధాకరం

## బీఆర్ఎస్ పార్టీకి వీరాభిమాని సత్తెమ్మ

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం



**రాజన్న సిరిసిల్ల:ఏప్రిల్ 19 (తెలంగాణ వాణి)** బీ.ఆర్. ఎస్.పార్టీకి వీరాభిమాని అయిన పార్టీ సీనియర్ కార్య కర్త తెలంగాణ సత్తెమ్మ మృతి చెందడం బాధాకరమని, సత్తెమ్మ మృతి పట్ల మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమం లో,పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్న సత్తెమ్మ. చివరికి ఆదివారం అంతిమ శ్వాస విడిచిందని వినోద్ కుమార్ బాధాతప్త హృద యంతో విచారం వ్యక్తం చేశారు. తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన సత్తెమ్మ ఆ గ్రామం మధ్య మానేరు రిజర్వాయర్ లో ముంపుకు గురి కాగా సత్తెమ్మకు రగుడు గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇల్లు ఇచ్చి పార్టీ పరంగా అండగా నిలిచి న విషయాన్ని వినోద్ కుమార్ గుర్తు చేశారు.సత్తెమ్మ కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

# త్యాగానికి విలువలేని జిల్లా కమిటీ లో కొనసాగలేను -మాజీ ఎంపీటీసీ, భద్రం

## కాంగ్రెస్ పార్టీలో డీసీసీ జిల్లా కమిటీ చిచ్చు

## పిసిసి నియమనిబంధనలు పాటించలేదు అంటూ విమర్శలు

## వలసవాదులకు పెద్దపీట వేసి కాంగ్రెస్ వాదులకు అన్యాయం

## సీనియర్ కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా డీసీసీ

## కనీసం గౌరవం ఇవ్వడం లేదంటూ విమర్శలు



**కొత్తగూడెం (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏంటనేది అందరికి తెలిసిన విషయమే అందులోను ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిస్థితి మరీ దారుణం అటువంటి సమయంలో కూడా ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీని విడకుండా పార్టీ కండువా కప్పుకుని తిరిగిన వాళ్లలో అతి తక్కువ మందిలో ఒకరు సుజాతనగర్ మండలం గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం ఒకరు. తాతల కాలం నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ తోలుత వార్డు మెంబెర్ గా, తర్వాత ఎంపీటీసీగా ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచిన వ్యక్తి కసనబోయిన భద్రం. గత స్థానిక ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీ హస్తం వీడని నీఖార్సైన కాంగ్రెస్ వాది నేడు డిసిసి నూతన కమిటీ నియామకంపై తీవ్ర విమర్శలు చేశారు పిసిసి నియమ నిబంధనలు ప్రకారం ఐదు సంవత్సరాల కంటే సీనియర్లుగా ఉన్న నాయకులకు కొత్త కమిటీలు స్థానం కల్పియాల్సిన అవసరం ఉన్నప్పటికీ డిసిసి ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులను రాజకీయంగా అడ్డుకోవాలని ఒక దురుద్దేశంతో ఉద్దేశపూర్వకంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుల కష్టాలు వారు ఎదుర్కొన్న ఇబ్బందులు వారికి జరిగిన అవమానాలు తెలిసి కూడా పిసిసి ఎజెండాను పక్కనపెట్టి తనకున్నటువంటి సొంత అజెండాను అమలు పరిచినట్లు కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీని చూస్తుంటే అర్థమవుతుందని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు ఎదుర్కొంటున్న పరిస్థితికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం కూడా లేని వ్యక్తులకు జిల్లా కమిటీలో స్థానం కల్పించడం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా జిల్లా పార్టీలో ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలతో పాటుగా, కొందరు కావాలనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ ల ప్రాధాన్యత తగ్గిస్తు, అవమానాలకు గురి చేస్తుంటే అసంతృప్తిని లోపలే ఉంచుకున్నాం కానీ బహిరంగంగా ఎక్కడ వ్యక్త పరచలేదన్నారు. కానీ నేడు జిల్లా కాంగ్రెస్ కమిటీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేసిన వారికి, మొన్నటి పంచాయతీ, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన వాళ్ల ఓటమి కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ ల ప్రాధ్యానం తగ్గిస్తు కావాలనే అవమానాలకు గురి చేస్తుంటే చూస్తు ఊరుకునే రోజులు పోయాయన్న ఆయన పార్టీని బలోపేతం చేసేందుకు వేసిన డీసీసీ కమిటీలో ఉన్న ఎక్కువ మంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరికి వారు అసలు తెలియదన్నారు. మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నామని కానీ పార్టీలో వలసవాదులకు ఇచ్చే ప్రాధాన్యత వల్ల కార్యకర్తల ముందు తిరగలేని పరిస్థితి ఏర్పడిందని, మానసికంగా భాదగా ఉన్నపటికీ చిన్నప్పటి నుండి వేసుకున్న కాంగ్రెస్ పార్టీ కండువా వదిలి వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు . 2 సార్లు ప్రజాక్షేత్రంలో ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన నేనే ఇలాంటి పరిస్థితిలో ఉంటే ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్న నాయకుల పరిస్థితి ఏంటో ఉహించలేకపోతున్నానని ఉద్వేగంగా తెలిపారు. జిల్లాలో నూతనంగా డీసీసీ ఏర్పాటు చేసినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో అవమానాలు ఇబ్బందులు మొదలయ్యాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి నాయకుడికి కార్యకర్తలకు డిసిసిలో బాధ్యత కల్పించడం వారి యొక్క ప్రాథమికంగా హక్కు అని తెలిపారు. వారి హక్కులను హరించే వ్యక్తులు ఎంత పెద్ద వ్యక్తులు అన్న ఎలాంటి శక్తులైన కాలక్రమమైన కచ్చితంగా వారికి గుణపాఠం చెబుతామని కొంతమంది వలసవాదులు, అక్రమ వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు గత కొంతకాలంగా అనేక అవమానాలు గురి చేస్తున్నారని కనీసం జిల్లా కమిటీతో నైనా సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తారేమోనని ఆశించినప్పటికీ వారి త్యాగాలను పక్కన పెట్టడం దుర్గా దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర కమిటీ పున పరిశీలన చేసి నూతన జిల్లా కమిటీలో వలసవాదులను తొలగిస్తూ సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీలో వివాదాలను తగ్గించే దిశగా అడుగులు వేయాలని సూచించారు అప్పుడు బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీని చులకన చేస్తూ మమ్మల్ని ఇబ్బందులు గురి చేసిన నాయకులకు మళ్లీ మా పార్టీలోనే పదవులు కేటాయింపు జరగడం ఎంతోమంది సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు .నాయకుల మనోభావాలను దెబ్బతీస్తుంది దెబ్బతిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు

# అన్ని ఫ్రీ... కానీ చదువు ఎక్కడ ?

## ఇంజనీరింగ్ కాలేజీలో షాకింగ్ వాస్తవాలు

**భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి)** భద్రాద్రి జిల్లా పరిసర ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీపై సంచలన ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. "అన్ని ఫ్రీ" అంటూ విద్యార్థులను ఆకర్షిస్తున్న ఈ కాలేజీలో నాణ్యమైన బోధన, కనీస సదుపాయాలు లేవని విద్యార్థులు, స్థానికులు చెబుతున్నారు. కాలేజీలో సుమారు 60 శాతం ఫ్యాకల్టీ "వేలిముద్ర ఫ్యాకల్టీ"గా మాత్రమే ఉన్నారని, వాస్తవానికి వారు తరగతులకు హాజరుకాకుండా కేవలం పేరుకు మాత్రమే చూపిస్తున్నారని ఆరోపణలు




వెల్లువెత్తుతున్నాయి. ఇంకా ఆర్థిక అక్రమాల ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. కాలేజీ నిర్వాహకులు కొంతమందిని ఫ్యాకల్టీగా చూపించి, వారికి నెలకు 30--40 వేల జీతం అకౌంట్లలో జమ చేస్తున్నట్లు రికార్డులు సృష్టిస్తారు. అనంతరం ఆ డబ్బును తిరిగి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ "ఫ్యాకల్టీ"లు కాలేజీకి రావాల్సిన అవసరం లేకుండా, వారి ఇళ్ల దగ్గరే హాజరు నమోదు చేసే విధానం అమలు చేస్తున్నారని తెలుస్తోంది. అంతేకాదు, బయోమెట్రిక్ మెషీన్‌ను కాలేజీ నిర్వాహకులే ఇంటింటికీ తీసుకెళ్లి వేలిముద్రలు తీసుకుంటూ అటెండెన్స్ నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. దీనికోసం ఒక్కొక్కరికి 4,500 నుంచి 5,000 వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. అధికారుల తనిఖీలు ఉంటే మాత్రం అందరినీ కాలేజీకి పిలిపించి పరిస్థితిని సర్దిచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. విద్యా ప్రమాణాలు కూడా తీవ్రంగా పడిపోయినట్లు తెలుస్తోంది. ల్యాబ్‌లలో అవసరమైన పరికరాలు లేవని, ఉన్న కంప్యూటర్లు కూడా పని చేయవని విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీలో ఎక్కువమంది ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులే కావడంతో, ఫీజుల భారం లేకపోవడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గిందని, హాజరు విషయంలో కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇక మౌలిక సదుపాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలేజీలోని టాయిలెట్ల దుస్థితిపై ఫిర్యాదు చేసిన ఓ విద్యార్థిని లక్ష్యంగా చేసుకుని కొంతమంది ఉపాధ్యాయులు వేధింపులకు గురి చేసిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన కాలేజీలో ఉన్న వాస్తవ పరిస్థితులను బట్టబయలు చేస్తోందని విద్యార్థులు అంటున్నారు. బయటకు మాత్రం "గ్రేడ్లు, ఫలితాలు" పేరుతో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా, లోపల చదువు, క్రమశిక్షణ పూర్తిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.